www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 7 ఏప్రిల్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





విద్యుత్ బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు : నగర డివిజన్ పరిధిలో విద్యుత్ రెవెన్యూ బకాయిలు అధికంగా ఉన్నాయని, వాటిని వెంటనే వసూలు చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని నెల్లూరు టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.సోమశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని విద్యుత్ భవన్‌లో ఆయన ఛాంబర్‌లో నెల్లూరు టౌన్‌లోని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్స్‌తో రివ్యూ సమావేశం నిర్వహించారు. విద్యుత్ వినియోగదారుల నుంచి పెండింగ్ బకాయిలు వంద శాతం వసూలు చేయాలన్నారు..డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ మధుసూదన్ రెడ్డి ,కిరణ్, అసిస్టెంట్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్,జూనియర్ ఇంజనీర్స్ పాల్గొన్నారు



సమీక్షిస్తున్న విద్యుత్ అధికారి

సిఎం పలుకే బంగారమాయనే..!

- ◆నేతలకు ఫొటోలతోనే సరి
- ◆ఎన్నిలకపై సమీక్ష లేదు..కార్యాచరణ లేదు..
- ◆'ఆనం' దంపతులు అలక
- ◆ముగిసిన సిఎం 'మేమంతా సిద్ధం' సభ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాలో రెండు రోజుల బస్సు యాత్ర ముగిసింది. 4వ తేదీ రాత్రి 9 గంటల నుంచి 6వ తేది సాయంత్రం 6 గంటల వరకు జిల్లాలోనే ఉన్నారు. ఎంతో కీలకమైన ఎన్నికలు జరుగుతోన్న వేళ ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో నేతలు, కార్యకర్తలు అనేక ఆశలు పెట్టుకున్నారు. నేతలు, కార్యకర్తలకు దిశా, నిర్దేశం చేయడంతోపాటు, ఎన్నికలను సమీక్షిస్తారని అందరూ ఆశించారు. జిల్లాలో పార్టీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటుంది. ఎంపి, ముగ్గురు ఎంఎల్ఎలు పార్టీని వీడారు. ఇలాంటి సమయంలో సిఎం రాకతో పరిస్థితులు సర్దుబాటు చేస్తారని అందరూ భావించారు. ఏ ఒక్కరితోనూ ఆయన సమీక్ష జరిపినట్లు కనిపించలేదు. పలుకే బంగారంలా కనిపించింది. శనివారం ఉదయం జిల్లాలోని పలువురు నేతలను శిభిరం వద్దకు పిలిచారు. కేవలం ఫొటోలు తీసుకొని పంపారు. కొందరికి ఆ అవకాశం కూడా దక్కలేదు. జెడ్‌పి ఛైర్మన్ ఆనం అరుణమ్మ, ఆమె భర్త విజయకుమార్‌రెడ్డిను సిఎం సెక్యూరిటీ అడ్డుకుంది. అలిగి వెళ్లిపోయారు. రోడ్‌షో కావలిలో జరిగిన మేమంతా సిద్ధం సభ విజయవంతమైంది..

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జిల్లాకు వచ్చారు.. వెళ్లారు. కీలకమైన ఎన్నికల వేళ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి రెండు రోజుల పాటు జిల్లాలో ఉన్నా పార్టీ నేతలకు దిశా, నిర్దేశం చేయలేదనే విమర్శలున్నాయి. గత ఎన్నికల్లో ఎంపి, పది మంది ఎంఎల్ఎలు, జెడ్‌పి ఛైర్మన్, మేయర్‌తోపాటు దాదాపు 90 శాతం అధికారిక పదవులను వైసిపి గెలుచుకుంది. రాష్ట్రంలోనే వైసిపి బలమైన జిల్లాలో నెల్లూరు ఒకటిగా నిలిచింది. ప్రస్తుత ఎన్నికల వేళ ఆపార్టీ పరిస్థితి దయనీయంగా మారింది. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్ఎలు ఆనం రామ నారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిలు పార్టీని వీడారు. వీరితోపాటు అనేక మంది పార్టీ నేతలు, కార్యకర్తలు పార్టీని వీడారు. ఈ పరిణామాల నేపథ్యంలో జిల్లాలోని నేతలు, కార్యకర్తలు డీలాపడ్డారు. విజయవాడలో సిఎం స్థాయిలో బిబీబిజీగా ఉండడంతో జిల్లాపై ప్రత్యేక దృష్టిపెట్టలేక పోయారని ఆపార్టీ నేతలంటున్నారు. ఎన్నికల్లో భాగంగా బస్సు యాత్ర నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఒకే జిల్లాలో రెండు రోజులు పర్యటించారు. 4వతేది రాత్రి9 గంటలకు నగరానికి చేరుకున్నారు. నారాయణ ఇంజినీరింగ్ కాలేజీకు ఎదురుగా ఉన్న స్థలంలో ప్రత్యేక టెంట్‌లో బస చేశారు. శుక్రవారం అంతా కుటుంబంతో గడిపారు. ఏ ఒక్క నేతకు అపాయింట్‌మెంట్ దొరకలేదు. శనివారం ఉదయం ముఖ్యనేతలను పిలిచి మాట్లాడుతారని, ఎన్నికల వ్యూహాలు రచిస్తారని ప్రచారం చేశారు. జిల్లా వ్యాపితంగా ముఖ్యనేతలను సిఎం బసచేసిన చోటుకు పిలిపించారు. భారీ గేట్లు ఏర్పాటు చేసి, అటు వైపు, ఇటు వైపు నేతలను నిలబెట్టారు. శిబిరం నుంచి బయటకొచ్చిన ఆయన నవ్వుతూ, చేతులు ఊపుతూ..అక్కడక్కడా ఫొటోలకు పోజులిస్తూ వెళ్లిపోయారు. ముఖ్యమంత్రి హోదాలో, పార్టీ అధ్యక్షుడిగా కీలకమైన సమయంలో జిల్లాకు వచ్చి ఎన్నికల గురించి సమీక్షగాని, భవిష్యత్తు కార్యాచరణ ఏమీ ఇవ్వకుండా వెళ్లిపోవడం పట్ల ఆపార్టీనేతలు, కార్యకర్తలు అసహనం వ్యక్తం చేశారు. రెండు రోజులు ముఖ్యమంత్రి జిల్లాలో ఉన్నప్పటికీ ఏం ఉపయోగమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్సులో రోడ్‌షో చేస్తూ, అక్కడక్కడా కొందరు నేతలతో ముచ్చడించినట్లు తెలిసింది.

'ఆనం' దంపతుల అలక..!

ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డిని కలవడానికి జెడ్‌పి ఛైర్మన్ ఆనం అరుణమ్మ, ఆమె భర్త ఆనం విజయకుమార్‌రెడ్డిలు సిఎం బస చేసిన టెంట్ వద్దకు చేరుకున్నారు. అప్పటికే అనేక మంది నేతలను పోలీసులు అనుమతించారు. వీరి వెళ్లినప్పుడు సిఎం సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో అలిగిన వారు అక్కడ నుంచి ఇంటికి వెళ్లిపోయినట్లు తెలిసింది. తరువాత ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి ఫోన్‌చేసి ప్రాధేయపడి మెడికోవర్ సెంటర్‌లో జరిగిన రోడ్‌షో వద్దకు పిలిపించుకున్నారు.



మాట్లాడుతున్న సిఎం జగన్మోహన్‌రెడ్డి

రోడ్‌షో, మేమంతా సిద్ధం సభ ముగింపు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 9వరోజు మేమంతా సిద్ధం సభ, రోడ్‌షో, ముగిసింది. శనివారం . నేడు ఉదయం 10.30 గంటలకు శిబిరం వద్ద నుంచి ప్రత్యేక బస్సులో బయల్దేరుతారు. మెడికవర్ సెంటర్ వద్దకు రాగానే నేతలు, కార్యకర్తలో ఘనంగా స్వాగతం పలికారు. బస్సు నుంచి పలకరిస్తూ, ముందుకు సాగారు. కోవూరు క్రాస్‌రోడ్డు, సున్నపుబట్టి సెంటర్, తిప్ప, గౌరవరం మీదుగా ఆర్‌ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ వద్దకు చేరుకున్నారు. దారిపొడవునా ప్రజలను పలకరిస్తూ, ముందుకు సాగారు. భోజన విరామం అనంతరం కావలి క్రాస్‌రోడ్డు మీదుగా కావలి జాతీయ రహదారి చేరుకున్నారు. సాయంత్రం 3గంటలకు సిద్ధం బహిరంగ సభ నిర్వహించారు. పెద్ద ఎత్తున జనం తరలొచ్చారు. అనంతరం ఒంగోలు జిల్లాలోకి వెళ్లారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో

పటిష్టంగా ఎన్నికల నిర్వహణ

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో445 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో సజావుగా ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు తీసుకున్నా మని జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ అన్నారు. శనివారం సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 1238 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ కుఏర్పాట్లు చేశామన్నారు.జిల్లాలో ఎన్నికల సందర్భంగా తనిఖీలు చేపట్టడానికి18 ప్రాంతాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో చెక్ పోస్టుల్లో నగదు, మద్యం,డ్రగ్స్ అక్రమ రవాణా జరగకుండా నిరంతరం తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలు పాటించని 22 మంది వాలంటీర్లను తొలగించడం జరిగిం దన్నారు. 9 మంది వాలంటీర్లపై కేసులు నమోదు చేసినట్లుతెలిపారు. మరో 29 మంది కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించడం జరిగిందన్నారు. అలాగే 8మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎం.సి. సి కోడ్ ఉల్లంఘించిన నలుగురు ప్రభుత్వ ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మరో నలుగురు మీద కేసులు నమోదు చేశామన్నారు. ఒకరిని సస్పెండ్ చేశామన్నారు. జిల్లాలో సి విజిల్ యాప్ లో 275 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటన్నిటిని పరిష్కరించామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.లవన్న, అదనపు ఎస్.పి ప్రసాదు ఉన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఎం హరినారాయణన్

నిరుపేదలకు అండగా సిపిఎం

ప్రజాశక్తి - నెల్లూరు : నిరుపేదలకు సిపిఎం అండగా నిలిచిందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. శనివారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నగర నియోజకవర్గం 5వ డివిజన్ పరిధిలోని బర్మాషాల్ గుంట, పాతచెక్‌పోస్టు, అహ్మద్ నగర్ ప్రాంతంలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మూలం రమేష్ మాట్లాడుతూ ఇప్పటి వరకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు అభివృద్ధి పనుల నిర్వహణ పేరుతో రైల్వే స్థలాలు, కాలువ కట్టలపై నివాసం ఉన్న నిరుపేదలకు ఎటువంటి పునరావసం చూపించకుండా ఇళ్లను కూల్చివేశాయని, దీంతో వారి పరిస్థితి దుర్భరంగా ఉందన్నారు. వారికి న్యాయం చేయాలని సిపిఎం ఉద్యమించిందన్నారు.ఈ ప్రాంతం లో డంపింగ్ యార్డు వల్ల దుర్గంధం వెదజల్లుతున్న కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురౌతున్నారన్నారు. మరో ప్రాంతానికి తరలించాలని సిపిఎం చేసిన పోరాట కారణంగానే కార్పొరేషన్ డంపింగ్ యార్డును తరలించారన్నారు. ఈ ప్రాంతంలో ఇళ్లను తొలగించిన సమయంలో సిపిఎం చేసిన పోరాటం, ఉద్యమాల వల్లనే కొంత మందికి ప్రభుత్వం పునరావాసం చూపించిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మత విద్వేషాలను సృష్టిస్తూ రాజకీయ లబ్ధిపొందు తుందన్నారు. అటువంటి ప్రభుత్వానికి రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి, ప్రతిపక్షంలో ఉన్న టిడిపి మద్దతు ఇస్తున్నాయన్నారు. ఆ పార్టీలను తిరస్కరించి సిపిఎంను ఆదరించాలని కోరారు. ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌బి మాట్లాడుతూ నిజాయితీగా, నిరాడంబరంగా ప్రజల మధ్యతిరుగుతూ, ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థి మూలం రమేష్‌ను ఆదరించాలన్నారు. చట్ట సభల్లో ప్రజా సమస్యలపై వాణిని వినిపించి పరిష్కరించేందుకు సిపిఎం అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించాలని కరారు. సిపిఎం నాయకులు కత్తి శ్రీనివాసులు, జి.నాగేశ్వరరావు, సిఐటియు నాయ కులు టి.వి.వి ప్రసాద్, ఐద్వా నాయకురాలు కె.పద్మా, డివైఎఫ్ఐ నాయకులు ఎం.వి.రమణ, బిపి. నరసింహులు, డివిజన్ నాయకులు చిరంజీవి, ఏమేలు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

'పులి బలరామయ్య' సేవలు మరువలేనివి..

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రముఖ న్యాయవాధి, సిపిఎం సీనియర్ నాయకులు, పేదల న్యాయవాది పులి బలరామయ్య సేవలు మరువలేనివని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. శనివారం బాలాజీనగర్ ప్రాంతంలోని పులి బలరామయ్య స్వగృహం నుంచి అంతిమయాత్ర ప్రారంభమై బోడిగాని తోట వరకు సాగింది. అంతిమయాత్ర ప్రారంభానికి ముందుగా పులి బలరామయ్య భౌతికకాయంపై పార్టీ జెండాను సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కప్పి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, ఎం.మోహన్‌రావు, మాదాల వెంకటేశ్వర్లు, కె.అజయ్‌కుమార్, కత్తి శ్రీనివాసులు, జొన్నలగడ్డ వెంకమరాజు, బత్తల కృష్ణయ్య, కె.వి.పి.ఎస్ నుంచి ఎ.తిరుపాలు, ప్రముఖ న్యాయవాదులు బి.వి. రమణారెడ్డి, వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఐలూ విభాగం నుంచి అంకయ్య ఉన్నారు.

సైనిక పాఠశాలల ప్రయివేటీకరణ సరికాదు : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి -నెల్లూరు : కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు సైనిక పాఠశాలలను ప్రయివేటీకరణ, వర్గీకరణ చేసే చర్యలను తక్షణమే నిలిపివేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ శనివారం ఆ సంఘం జిల్లా నాయకులు ఓ ప్రకటన విడుదల చేశారు. 2022 , 2023 మధ్య, కేంద్ర ప్రభుత్వం ఆర్ఎస్ఎస్‌తో అనుబంధించబడిన విద్యా సంస్థలకు 40 సైనిక్ స్కూల్ ఒప్పందాలను అందజేసిందని నివేదించారన్నారు. సైనిక పాఠశాలలతో సహా రక్షణ రంగం ప్రయివేటీకరణ, ,వర్గీకరణలకు గురువుతున్నాయాన్నరు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ , ఇండియన్ నేవల్ అకాడమీలో చేరిన క్యాడెట్లలో గణనీయమైన సంఖ్యలో సైనిక్ స్కూల్స్ విద్యార్థులన్నారన్నారు. భారత రక్షణ దళాలను అడ్డుపెట్టుకుని మతతత్వాన్ని బలోపేతం చేసేందుకు బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రయత్ని స్తుందన్నారు.ఇటువంటి చర్యలను తిప్పికొట్టాలన్నారు. ఎస్ఎఫ్ఐ మొదటి నుంచి సైనిక్ స్కూల్స్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తుందన్నారు.

'మాలకొండ' ఆదాయం రూ. 8.6 లక్షలు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండలంలోని అయ్యావారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి శనివారం భక్తుల నుంచి వివిధ రూపాల ద్వారా రూ. 8, 62544 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కె. బి శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ అర్చకులు గౌరీ శంకర్, నసింహ చార్యులు స్వామి వారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు.



'ఇంటూరి' దంపతుల ప్రత్యేక పూజలు


కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు శనివారం మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించు కున్నారు. ఉదయాన్నే స్థానిక నాయకులతో కలిసి ఆలయానికి వచ్చి ఇంటూరి నాగేశ్వరరావు, సౌజన్య దంపతులు స్వామి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా నాగేశ్వరరావు మాలకొండ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఆదరించాలని కోరారు. రామలింగాపురం, అయ్యావారిపల్లె, చుండి, కాకర్లపాలెం గ్రామాల్లో ప్రచారం చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి - లింగసముద్రం : లింగసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెదపవని 2 సచివాలయంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో 493 మందికి వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు జరిపారు. డాక్టర్ అనురాధ, డాక్టర్ శైలజ, డాక్టర్ సౌమ్య స్రవంతి,అందరూ ఎంఎల్ హెచ్పీలు, ఎఎన్ఎం లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



రాజీనామా అందజేస్తున్న వలంటీర్

వలంటీర్ రాజీనామా

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : వలేటివారిపాలెంలో గ్రామ సచివాలయం పరిధిలోని వలంటీర్ కూచిపూడి బ్రహ్మయ్య తన వాలంటీర్ పోస్టుకు శనివారం రాజీనామా చేవారు. ఆయన రాజీనామా పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి స్వాతికి అందజేశారు.

చంద్రబాబూ..యుద్ధానికి సిద్ధమా..!

కావలి సిద్ధం బహిరంగ సభలో జగన్ సవాల్ - నెల్లూరు జిల్లాలో సిఎం రోడ్‌షో

ప్రజాశక్తి-కావలి : చంద్రబాబు పేద ప్రజలతో యుద్ధానికి సిద్ధంగా ఉన్నావా...రేపు జరిగే ఎన్నికలు ప్రజలను మోసగించిన మోసగాడు చంద్రబాబు నాయుడుకు, పేద ప్రజలకు మధ్య యుద్ధం జరగుతుందని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం నెల్లూరు జిల్లాలో రోడ్ షో నిర్వహించారు. నెల్లూరు నగరం నుంచి కోవూరు జంక్షన్, సున్నపుబట్టి, కావలి తదితర ప్రాంతాల్లో రోడ్‌షో పూర్తి చేసుకొని కావలి పట్టణంలో జరిగిన "మేమంతా సిద్ధం బహిరంగ సభలో మాట్లాడారు. జనసముద్రాన్ని చూస్తే, లక్షల సింహాలు గర్జించినట్లు, సిద్ధం!సిద్ధం!! అన్నట్లుగా ఉందన్నారు. ఈ యుద్ధంలో పేదల పక్షాన మీ బిడ్డ ఒక్కడే ఒక పక్షాన నిలబడితే, మరోపక్షాన మోసగాడు చంద్రబాబు, దత్త పుత్రుడు పవన్ కళ్యాణ్ నిలబడ్డారన్నారు. ఇంకో వైపున మీబిడ్డకు వ్యతిరేకంగా మన రాష్ట్రాన్ని రెండు ముక్కలుగా విడగొట్టిన మరో జాతీయ పార్టీ పోటీ చేస్తుందన్నారు. ఇది ఎంఎల్ఎలు, ఎంపిలను ఎన్నుకునే ఎలక్షన్లు కావని, రాష్ట్రంలోని పేదలు, అక్కాచెల్లెమ్మలు, అవ్వా- తాతలు, తలరాతలు మార్చేసే ఎన్నికలని తెలిపారు. ఇందులో మీబిడ్డ ఆత్మగౌరవాన్ని, విశ్వసనీయతను గెలిపించేందుకు మీరంతా సిద్ధమేనా సిద్ధమేనా? అని ప్రజలను అడిగారు. మోసం, అబద్దాలు, కుట్రలు అన్ని కలగలిపితే వచ్చే క్యారెక్టర్ గురించి మాట్లాడుకుందామా? అదే చంద్రబాబు నాయుడు అన్నారు. ఆయనను తాను గత 4 నెలలుగా సిద్ధం సభలు ప్రారంభించినప్పటి నుంచి కొన్ని ప్రశ్నలు అడుగుతున్నానని తెలిపారు. అవేమిటంటే " 14ఏళ్ళుగా సిఎంగా పనిచేశానని చెప్పుకుంటున్న చంద్రబాబు ఎన్నికలకు ముందు " మేనిఫెస్టో " పేరుతో రంగు, రంగుల కాగితాలు పంచే ఆయన ఒక్క హామీ అయినా నెరవేర్చావా అని అన్నారు. గత మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఒక్కటంటే ఒక్కటైనా నెరవేర్చాననే దమ్ము, ధైర్యంగా, పబ్లిక్‌గా ఎప్పుడైనా చెప్పారా ? అని నేను అడిగితే నాకు చెప్పలేదన్నారు. కనీసం మీకైనా చెప్పాడా? అని ప్రజలను అడిగారు. .అడిగిన ప్రశ్నలకు చంద్రబాబు జవాబు చెప్పక పోగా, తన నోటికి ఫెవికాల్ పోసుకుంటాడన్నారు. మళ్లీ ఎలక్షన్లు వస్తే " తడిగుడ్డలతో గొంతుకోసే రకమైన చంద్రబాబుయే కుతంత్రాలు చేసో, పచ్చ మీడియా ల్లో వార్తలు రాయించుకునో మూడుసార్లు సిఎం అయ్యేలా చేస్తారన్నారు. ఈ సభలో పార్టీ జిల్లా అధ్యక్షులు పి. చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డిని, పార్లమెంట్ పరిధిలోని కావలి, కోవూరు, నెల్లూరుటౌన్, నెల్లూరురూరల్, ఆత్మకూరు, కందుకూరు, ఉదయగిరి, సర్వేపల్లి నియోజకవర్గాల అభ్యర్థులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, ఖలీల్, ఆదాల ప్రభాకర్ రెడ్డి, విక్రమ్ రెడ్డి,, రాజగోపాల్ రెడ్డి, బుర్రా మధుసూదన్ యాదవ్‌లను పరిచయం చేసి, వారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం సింగరాయకొండ నుంచి ఒంగోలులో ప్రవేశించారు.



కావలిలో జరిగిన సిద్ధం సభకు హాజరైన జనం

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని పోట్లూరు పంచాయతీలో వైసిపి అభ్యర్థి ఎన్నికల ప్రచారం చేశారు. ముందుగా పూసపాటి సుబ్బరాజు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అఅర్పించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మేలు జరగాలన్న, ప్రతి పేదవాడు సంతోషం గా ఉండాలన్న , రాబోయే ఎలక్షన్ లో ప్రతి ఒక్కరూ జగనన్న కు సపోర్ట్ గా ఉండాలన్నారు. గుడ్లూరు మండల కన్వీనర్ కాపులూరి కష్ణ యాదవ్, గుడ్లూరు మండల ఎంపీపీ పులి రమేష్,వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు,గుడ్లూరు మండలం జడ్పిటిసి సభ్యులు కోర్సుపాటి బాపిరెడ్డి, గుడ్లూరు మండల జెసిఎస్ కన్వీనర్ గాజుల కిషోర్, పొట్లూరు గ్రామ సర్పంచ్ పులిపాటి ఈశ్వరయ్య. పోట్లూరు గ్రామ నాయకులు పూసపాటి వెంకట వెంకటేశ్వరరాజు, ఏడుకొండలు ఉన్నారు.



నిరాశపరిచిన బస్సు యాత్ర

ప్రజాశక్తి-కందుకూరు : వైసిపి అభిమానులను జగన్ బస్సు యాత్ర నిరాశకు గురిచేసింది. కావలి సభ ముగించుకొని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కందుకూరు వస్తారని పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో సభ జరుగుతుందని మైక్ తో ప్రచారం హోరెత్తించారు. దీంతో అభిమానులు భారీగా అక్కడికి చేరుకున్నారు. ఆరు గంటల నుంచి 8 గంటల వరకు వేచి ఉన్నారు. జగన్ అయితే వచ్చాడు గానీ.. బస్సులో నుంచే నమస్కారం పెట్టి ముందుకు సాగారు. జగన్మోహన్ రెడ్డి రాక సందర్భంగా పెద్ద గజమాలను క్రేన్ తో తెచ్చి పెట్టారు. జెసిబి లో పూలు తెచ్చి ఆయనపై చల్లాలని భావించారు. బస్సు అద్దాలు కూడా తీయకుండా రెండు చేతులతో దండం పెట్టి కొద్ది సెకన్లలోనే అక్కడి నుండి వెళ్లిపోయారు. వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్, నెల్లూరు పార్ల మెంటు అభ్యర్థి విజయ్ సాయి రెడ్డి ఉన్నారు.

ఇంటింటి ప్రచారం




ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరుతున్న దృశ్యం

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని మహా దేవపురం గ్రామస్తులు టిడిపిలో చేరారు. పంచాయతీ పరిధిలోని 120 కుటుంబాల వారు ఆ పార్టీని వీడి టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు.మాజీ ఎంపిపి సలహాదారు గుళ్లా శ్రీనివాసరావు, బ్రహ్మయ్య, మహేంద్ర, దామచర్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. క్రాంతి నగర్‌కు చెందిన మెడసల రవి కొండలరావు గడిపూడి నాగేశ్వరరావు. బీసీ కాలనీకి చెందిన వార్డు మెంబర్ బూస్ కొండలరావు, యనమల నరసింహ బ్రదర్స్.... శ్రీనివాస కాలనీకి చెందిన కొమ్మిరెడ్డి బ్రదర్స్, అన్నపురెడ్డి బ్రదర్స్.... ఎస్టీ కాలనీకి చెందిన పాలకీర్తి రమణయ్య, ఆంజనేయులుతదితరులు పార్టీలో చేరారు. ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు కంద్రా మాల్యాద్రి, నాదెళ్ల వెంకట సుబ్బారావు, బండారు సోమరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టా హరికష్ణ, గ్రామ నాయకులు ఓరుగంటి వెంకటరావు, రాయపనేని రవి, పాపనబోయిన మురళి, గుమ్మడి మల్లికార్జున, దామా అశోక్ ఉన్నారు.

కందుకూరు పట్టణానికి చెందిన ఆర్య వైశ్యలు అప్పల సుబ్రహ్మణ్యం, అప్పల మురళీకష్ణ కుటుంబాల వారు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పార్టీలో చేరారు. పట్టణ పార్టీ ట్రెజరర్ కొత్తూరి వెంకట సుధాకర్, తాత లక్ష్మణ్ పాల్గొన్నారు.. ఉలవపాడు పంచాయతీ హైస్కూల్ సంఘానికి చెందిన ఎస్టీ కుటుంబాల వారు వైసిపిని వీడి టిడిపిలో చేరారు.వెలిచెర్ల ప్రభాకర్, దాసరి వెంకటేశ్వర్లు , ఇతర నాయకులు పాల్గొన్నారు..

ఇంటింటి ప్రచారం

కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుని గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి సౌజన్య కందుకూరు పట్టణంలోని 16 వార్డు పెద్దబజార్లో శనివారం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేశారు.పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పట్టణ మహిళా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముచ్చు రాజ్యలక్ష్మి, కల్లూరి శైలజ, వార్డు నాయకులు కోట కిషోర్, పబ్బిశెట్టి వరదరాజులు, కోట నరసింహం, ముచ్చెల్లి ఉమా మహేశ్వరరావు, కంకణాల వెంకటేశ్వర్లు, చీదెళ్ల పిచ్చయ్య, కొత్త వెంకటేశ్వర్లు ఉన్నారు.



ఇంటింటి ప్రచారం చేస్తున్న ఇంటూరి సౌజన్య

కారును ఢీకొన్న లారీ..

- ముగ్గురికి తీవ్రగాయాలు - ఇద్దరి పరిస్థితి విషమం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని ఇంజినీరింగ్ కళాశాల వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తీవ్రగాయాల పాలవగా, ఇద్దరి పరిస్థితి విషమం అని ఎస్ఐ ముత్యాలరావు తెలియజేశారు. వివరాల మేరకు.. కడప వైపు నుంచి [illegible] వెళ్లి నెల్లూరుకు వస్తున్న కారును నెల్లూరు వైపు నుంచి బద్వేల్ వైపుకు వెళ్తున్న లారీ ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఢీ కొనడంతో అనంతసాగరం మండలం ఎగువపల్లి గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురికి గాయాలయ్యాయి. వీరిలో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా, డ్రైవర్ సీట్లో ఇరుక్కొని పోయారు. ఈ మేరకు ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, అటుగా వెళ్లే లారీల డ్రైవర్లు సిబ్బందితో దాదాపు ఒకటిన్నర గంటసేపు కష్టపడి డ్రైవర్‌ను కారులోంచి బయటకు తీశారు. క్షతగాత్రులలో డిఆర్‌డిఎ నెల్లూరు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ బొల్లం సుధాకర్, ఆయన భార్య సుజాత, చెన్నయ్ బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ బొల్లం శ్రీనివాసులు, ఆయన భార్య మాధవి, 5 సంవత్సరాల చిన్నారి బొల్లం రష్మీ, డ్రైవర్‌లు ఉన్నారు. అనంతసాగర మండలం ఎగువపల్లి గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన వారిగా గుర్తించారు. వారిని 108లో వైద్యశాలకు తరలింపు గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమం అని, మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు.


పంచాయతీ సెక్రటరీకి రాజీనామా పత్రం అందజేస్తున్న వలంటీర్లు

జగదేవిపేటలో వలంటీర్లు రాజీనామా..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని జగదేవిపేట గ్రామంలోని 20మంది వలంటీర్లు శనివారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శికి రాజీనామా పత్రాలు సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సేవచేసేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వలంటీర్ వ్యవస్థపై ప్రతిపక్షాలు చెడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. పేదలకు ఉపయోగపడని ఉద్యోగం చేయలేమన్నారు. మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో జగదేవిపేట వైసిపి నాయకులు బట్టేపాటి నరేందర్‌రెడ్డి, సందీప్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా కోపరేటివ్ ఆడిట్ అధికారి తిరుపతయ్య

కంప్యూటరైజేషన్‌కు చర్యలు చేపట్టాం..

ప్రజాశక్తి-ఉదయగిరి

సొసైటీ బ్యాంకులో కంప్యూటరైజేషన్‌కు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కోపరేటివ్ ఆడిట్ అధికారి తిరుపతయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక పట్టణంలోని కొట్టాలపల్లి సొసైటీ కార్యాలయంలో ఆయన సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆడిటింగ్ సంబంధించిన పలు రికార్డులు రిజిష్టర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి సబ్ డివిజన్ పరిధిలో 8 సొసైటీ బ్యాంకులు కంప్యూటరైజేషన్ చేపట్టామన్నారు. నేటి నుండి మన బ్యాంకులో ఈ సౌకర్యం ఉంటుందని ఈ అవకాశాన్ని వినియోగదర్లు గుర్తించాలన్నారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 1057పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురాగా, వీటిలో 838పొగాకు బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కారణాలతో 209పొగాకు బేళ్ళను తిరస్కరించారన్నారు. వీటిలో ఎన్ఎస్103ఎన్ బి89సిఆర్ 17ఉన్నాయని, అధిక బరువుతో ఉన్న 10పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారని తెలిపారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.234 కాగా కనిష్ఠ ధర రూ.220, సగటు ధర రూ.228.78 నమోదు కాగా, వేలంలో 17మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారన్నారు.


మాట్లాడుతున్న కాకర్ల సురేష్

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-కలిగిరి

కలిగిరి మండలం రావులకొల్లు సర్పంచ్ వెంగపనాయుడు ఆధ్వర్యంలో ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ శనివారం గ్రామదేవత సీతాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన గ్రామ నాయకులు ప్రజలతో మాట్లాడుతూ ఓటు అనే ఆయుధంతో తెలుగుదేశాన్ని గెలిపించాలని, తెలుగుదేశం గెలిస్తే మీరు తాను గెలిచినట్టే అన్నారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే అభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్రానికి భవిష్యత్తు అని తెలిపారు. అదేవిధంగా యువతకు ఉద్యోగాలు కావాలంటే బాబు రావాలన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రం అధోగతి పాలైందని, రాజధాని లేని రాష్ట్రంగా అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా తయారైందన్నారు. ఆంధ్రప్రదేశ్ గాడిలో పడాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఓటు ద్వారా విజయం సాధిద్దామని తెలిపారు. అదేవిధంగా ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలన్నారు. ఉదయగిరిని అన్ని విధాలుగా తీర్చిదిద్దుతానని ఒక్కసారి అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కలిగిరి మండల కన్వీనర్ బిజ్జం వెంకట కృష్ణారెడ్డి, కాకర్ల సునీల్, కాకర్ల వెంకట్, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-సంగం

సంగంలోని శ్రీ కామాక్షీదేవి సమేత సంగమేశ్వరాలయంలో ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ముందుగా ఆలయంలోని స్వామి అమ్మవార్ల ధ్వజస్తంభాల వద్ద అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ధ్వజారోహణం నిర్వహించి, భక్తులకు కోడి ముద్దలు పంపిణీ చేశారు. భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకునీ తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పెరుమాళ్ళ రవీంద్ర బాబు పాల్గొన్నారు.

కార్మికుల పెండింగ్

జీతాలను వెంటనే ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి-నెల్లూరు డెస్క్


కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

మున్సిపల్ కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని శనివారం సిఐటియు నాయకులు కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సిఐటియు జిల్లా నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కార్మికులకు రెండు నెలలు జీతాలు రాలేదన్నారు. సమ్మె కాలం జీతం, పండగ అడ్వాన్స్ వెయ్యి రూపాయలు ఇంతవరకు ఇవ్వలేదన్నారు. దాని వలన కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. నిత్యం పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులకు ప్రతినెలా జీతాలు రాకపోవడంతో తెచ్చిన అప్పులను కట్టలేక ఇంటి అవసరాలు తీరక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రతినెలా కార్మికులకు జీతం వస్తేనే వాళ్ల కుటుంబాలు గడుస్తాయన్నారు. అంతేకాకుండా తక్కువ జీతాలతో పనులు చేస్తున్న డైలీ కార్మికులకు మూడు నెలలు పూర్తయినప్పటికీ జీతాలు ఇవ్వలేదని ఇది చాలా అన్యాయమన్నారు. కార్మికులకు జీతాలు రాకపోవడంతో వారి కుటుంబాలు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా కమిషనర్ జోక్యం కల్పించుకొని వెంటనే వాళ్ల జీతం బకాయిలన్నింటిని చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు తురక సీనయ్య, ఎం.పోలయ్య, ఒంగోలు రమేష్, కె.బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో రికార్డులు పరిశీలన

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా క్షయ కుష్టువ్యాధి అధికారి ఖాదర్‌వలీ శనివారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోగోలు మండలంలో క్షయ వ్యాధిని నిర్మూలించేందుకు ఆరోగ్య సిబ్బంది అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నారని, క్షయ పరీక్షించి వ్యాధి వ్యాధి నిర్ధారణ అనంతరం వారికి ఉచితంగా మందులను అందజేస్తుందని తెలిపారు. మండలంలో సర్వే నిర్వహించి గర్భిణులకు కావాల్సిన పౌష్టిక ఆహారాన్ని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కోవూరుపల్లి ప్రాథమిక వైద్య అధికారి జహరిక, నిత్య ప్రవంతి, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.


సిబ్బందితో మాట్లాడుతున్న ఖాదర్‌వలీ

ఎస్ఎ -2 పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో శనివారం నుంచి ఎస్ఎ-2 పరీక్షలు ప్రారంభమయ్యాయని, ఆ పరీక్షలను ఎంఇఒ-2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం హోం బెస్ట్ ఎడ్యుకేషన్లో భాగంగా సిడబ్ల్యుఎస్ఎన్ విద్యార్థుల ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను తల్లిదండ్రులతో చర్చించారు. విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్‌పిఇ నరసింహ, ఉపాధ్యాయులు పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.


వృద్ధురాలితో మాట్లాడుతున్న కాకర్ల సురేష్

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-సీతారామపురం

తెలుగుదేశం కూటమి విజయం రాష్ట్రాభివృద్ధికి అవసరమని ఉదయగిరి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం సీతారామపురం పంచాయతీలో సర్పంచ్ కొడవటికంటీ భాగ్యమ్మ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ఎన్నికల హామీల కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ ప్రజాసంక్షేమ పాలన కూటమి అధికారంతోనే సాధ్యమన్నారు. ఉదయగిరి కోటను పర్యాటక కేంద్రంగా చేసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. నేరాల నియంత్రణకు ప్రత్యేక రక్షణ ఏర్పాట్లు చేస్తామన్నారు. నిరుద్యోగ యువత కోసం ఉపాధి అవకాశాలు వచ్చేలా చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రానున్న ఎన్నికలలో ప్రజలు ఓటు అనే ఆయుధంతో వైసిపికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కప్ప ప్రభాకర్‌రాజు, మాజీ ఎంపిపి కల్లూరి జనార్ధన్ రెడ్డి, అబ్రహం తెలుగు యువత అధ్యక్షులు చింతల శ్రీనివాసులు, మాజీ జెడ్‌పిటిసి కలివేల జ్యోతి, జనసేన నాయకులు భోగినేనికాశి రావు, శ్రీనివాసులు, ఆలూరు రవీంద్ర, మాజీ మండల ఉపాధ్యక్షులు ఎస్.రాజశేఖర్, ఎంపిటిసి తమ్మిశెట్టి వెంకటసుబ్బమ్మ, క్లస్టర్ ఇన్‌ఛార్జి వెంగళచెట్టి వెంకటేశ్వర్లు, క్రిస్టియన్స్ అధ్యక్షులు ఓబులాపురం ప్రసన్న కుమార్, సర్పంచ్‌లు కల్లూరి వెంకటరెడ్డి, ఎం.వెంకటసుబ్బయ్య, గానులపల్లి చంద్రారెడ్డి, జాషువా కలివేల బాలస్వామి, పిడుగు రమేష్, సింగాలా నాగేష్, ఆళ్ళూరి శ్రీనివాసులు తదితులున్నారు.


బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న కంచి పరమేశ్వర్‌రెడ్డి

రూ.30వేలు వితరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఇటీవల మృతి చెందిన ముగ్గురు కుటుంబ సభ్యులకు శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, నిత్యా అన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.10వేలు వంతున మొత్తం రూ.30వేలు నగదును వితరణ చేశారు. గత కొన్ని నెలలుగా ఆత్మకూరు పట్టణంలో మృతి చెందిన ప్రజలకు, వారి ఖర్మకాండల ప్రక్రియ కోసం నిత్యాన్నదాత, శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మృతి చెందిన కుటుంబ సభ్యులకు చేస్తున్న రూ.10వేలు ఆర్థికసాయం కార్యక్రమం ఆత్మకూరు పట్టణంలో నిర్విరామంగా కొనసాగుతుంది. శనివారం 11వ వార్డు పరిధిలోని పులిమి నారాయణరెడ్డి (56) ఇటీవల మృతి చెందారు. అలాగే 22 వార్డులో పొంగూరు రమణమ్మ (74), 23 వార్డులో తాళ్ల వెంగయ్య (34) మృతి చెందారు. ఈ కుటుంబాలను పరామర్శించిన నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి ఒక్కొక్కరికి రూ.10వేల వంతున మొత్తం రూ.30వేలు దాతృత్వం చేశారు. కంచి పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాలకు తానెప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించాడు. లబ్ధి పొందిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమకు రూ.10వేలు దాతృత్వం చేసిన నిత్య అన్నదాత కంచిపరమేశ్వర్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఇప్పుడున్న రోజుల్లో అయిన వాళ్లే మొఖం తిప్పుకొని వెళు న్న రోజుల్లో తానున్నానంటూ, అండగా నిలుస్తున్నారని మాట్లాడుతూ కన్నీటి పర్యంతమయ్యారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు అందించండి సారూ..

- చేతి పంపు దగ్గర మహిళల ఇబ్బందులు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని కృష్ణ గాంధీపురం ఎస్‌సి కాలనీలో గత 10 రోజులుగా తాగునీటి పథకం మరమ్మతులకు గురైంది. అసలే ఎండలు మండిపోవడంతో బిందె నీటి కోసం పడరాని పాట్లు పడుతున్నారు. కాలనీలో సుమారు 40 గృహాలు వారు నివసిస్తున్నారు. పనులకు పరుగులు తీసి సాయంత్రానికి ఇళ్లకు చేరుకొని నీళ్ల లేకపోవడంతో చేతిపంపు వద్ద కుస్తీ పడుతున్నారు. ఎన్నిసార్లు పాలకులకు తెలిపిన తాగునీటి పథకానికి సంబంధించిన స్టార్టర్‌ను మరమ్మతులు చేయించక పోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. కాలనీవాసులు అనే నెపంతో చిన్నచూపు చూస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులైన స్పందించి మరమ్మతులకు గురైన తాగునీటి పథకానికి రిపేరు చేయించి, తాగునీరు యథావిధిగా సరఫరా అయ్యేలాగా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు.


చేతిపంపు దగ్గర ఇబ్బందులు పడుతున్న మహిళలు

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని పలు గ్రామాల్లో వేసవిలో నీటి ఎద్దడిని నివారించేందుకు మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో ఎంపిడిఒ సమావేశం నిర్వహించారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో మండల వ్యాప్తంగా నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ ఎఇ, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపిడిఒ

సిద్ధం సభకు తరలిన నాయకులు


ఉయగిరిలో...

ప్రజాశక్తి-ఉదయగిరి :

కావలిలో జరిగే మేమంతా సిద్ధం సభకు ఎంపిపి మూలే పద్మజ వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉదయగిరి వైసిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు వినయ్‌రెడ్డి మండల అధ్యక్షులు ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. అందుకు నిదర్శనమే ఈ సిద్ధం సభకు తరలి వెళ్లే జనాన్ని చూస్తే అర్థమవుతుందన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు రమణారెడ్డి, దస్తగిరి, అహ్మద్, అశోక్ కుమార్, ఎంపిటిసి తిరుపతయ్య, వెంగల్ రెడ్డి, ఎస్‌సిసెల్ నాయకులు గడ్డం హజరత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం

తీవ్ర ఎండల సైతం లెక్కచేయకుండా కావలిలో జరిగే మేమంతా సిద్ధం సభకు శనివారం వైసిపి మండల కన్వీనర్ రాపూరు వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల సచివాలయం కోఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధ్యక్షతన కావలిలో జరిగే మేమంతా సిద్ధం సభకు మండలంలోని ప్రజల నుంచి అపురూప స్పందన లభించిందన్నారు. మండలంలో 2వేల మంది పైగా మేమంతా సిద్ధం సభకు బయల్దేరి వెళ్లారన్నారు. ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి, నెల్లూరు వైసిపి పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి ఘనవిజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని తెలుగుదేశం నుంచి త్వరలో వలసలు ఉంటాయని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, గృహసారథులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కావలిలో నిర్వహిస్తున్న మేమంతా సిద్ధం బస్సు యాత్ర కార్యక్రమానికి కృష్ణాపురం నుండి బూదవాడ మాజీ సర్పంచ్ ముట్టుకుందు లక్ష్మిరెడ్డి, సిద్ధారెడ్డి, తిక్కవరం నుండి గంగినేని రవీంద్రబాబు ఆధ్వర్యంలో వైసిపి శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమానికి అర్థం వైసిపి ప్రభుత్వం అని ప్రజలు సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి భారీ మెజారిటీని అందిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంతమంది కలిసి ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై ఉన్న విశ్వాసాన్ని దూరం చేయలేరన్నారు. బస్సుయాత్రకు తరలి వెళ్లిన వారిలో ఎంపిటిసి బత్తల గీత, మల్లికార్జున, సర్పంచ్ రమాదేవి, గంగినేని శ్రీను, వెంకటేశ్వర్లు, మరో 55మంది కార్యకర్తలు సిద్ధం బస్సు యాత్రకు తరలివెళ్లారు.


ఆనం సమక్షంలో టిడిపిలో చేరిన నాయకులు

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని వైసిపి నుంచి టిడిపిలోకి వలసలు కొనసాగుతున్నాయి. మండల కేంద్రం వైసిపి ఎంపిటిసి రాపూరు సుజాతమ్మ, బిజెపి మాజీ మండల అధ్యక్షులు కొమ్మి తిరుపతి నాయుడు, మెటుకూరు మనోజ్ రెడ్డి, మెట్టుకూరు జనార్దన్ రెడ్డి, చంద్ర హరిప్రసాద్ నాయుడు, 30 కుటుంబాలు టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని పార్టీలో చేరిన వారికి ఆనం సూచించారు. కార్యక్రమంలో మండల నాయకులు ఆనం మురళిరెడ్డి, మెట్టుకూరు కృష్ణారెడ్డి, గూడూరు శ్రీకాంత్ రెడ్డి, కాకూరు నాగరాజు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు సాగరంలో 'ప్రజాగళం'

ప్రజాశక్తి-అనంతసాగరం

మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం 4 గంటలకు ప్రజాగళం సభ నిర్వహించనున్నట్లు మండల నాయకులు ఆనం మురళి రెడ్డి, మెట్టుకూరు కృష్ణారెడ్డి శనివారం తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి ఆత్మకూరు నియోజకవర్గం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. అనంతసాగరం గుడిగుంట రోడ్డు సర్కిల్ నుంచి ర్యాలీగా బయల్దేరి రైస్ మిల్ సెంటర్లో ఏర్పాటు చేసిన సభలో పాల్గొంటారన్నారు. ఈ సభకు మాజీ ఎంఎల్ఎ కొమ్మి లక్ష్మయ్య నాయుడు, బొల్లినేని కృష్ణయ్య నాయుడు, తెలుగుదేశం ఆర్గనైజింగ్ సెక్రటరీ మురళి కన్నబాబు, జనసేన, బిజెపి పెద్దలు పాల్గొంటారని తెలిపారు. మండలంలోని కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ప్రజాగళం విజయవంతం చేయాలని తెలిపారు.


హేమలతకు నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

దుగ్గిశెట్టి హేమలత నియామకం

ప్రజాశక్తి-కావలి

ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం (ఘ్రా) వ్యవస్థాపకులు, జాతీయ చైర్మన్ కాసల కోనయ్య ఆధ్వర్యంలో కావలి మహిళా విభాగ్ జనరల్ సెక్రటరీగా దుగ్గిశెట్టి హేమలతను నియమించారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ మహిళలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన వారి కోసం పోరాడతామని, మహిళలకు అన్యాయం జరిగితే తన దృష్టికి వస్తే వారికి న్యాయం జరిగే వరకూ మన మానవ హక్కుల ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించబడే వరకు కృషి చేస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో సౌత్ రీజియన్ మహిళా విభాగ్ చైర్మన్ అనుమాలశెట్టి కామాక్షి, (ఘ్రా) కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



బొజ్జ నరసయ్యకు పరామర్శ

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి మండలం స్థానిక గొల్లపాలెం గ్రామానికి చెందిన మాజీ మండల కన్వీనర్ బొజ్జ నరసింహులు తమ్ముడు బొజ్జ నరసయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఉదయగిరిలోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూన్న నరసయ్యను ఉదయగిరి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ వైద్యశాలకు చేరుకొని బాధితున్ని పరామర్శించారు. డాక్టర్ సలహాలు సూచనలు పాటించి త్వరగా కోలుకోవాలని ధైర్యంగా ఉండాలని కోరారు.

కొరడా ఝుళిపిస్తున్న ఎన్నికల సంఘం

ప్రజాశక్తి-నెల్లూరు

అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలంటూ కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో కోడ్ అమలులో ఉన్నందున, ప్రభుత్వ అధికారులు ఏ రాజకీయ పార్టీకి మద్దతుగా వ్యవహరించరాదని, ఎన్నికల ప్రచారం కార్యక్రమాల్లో పాల్గొనరాదని, ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు సైతం చేసింది. ఎన్నికల సంఘం హెచ్చరికలు చేస్తున్నా ఏమాత్రం పట్టించుకోకుండా అధికార పార్టీకి మద్దతుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు, ఆధారాలతో ప్రతిపక్షపార్టీ ఫిర్యాదు చేసింది. విచారణ చేపట్టిన ఎన్నికల సంఘం ఆరోపణలకు బలం చేకూరే విధంగా రుజువులు లభించడంతో ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డిని విధుల నుంచి తక్షణమే తొలగించాలని రాష్ట్ర హోంశాఖకు ఉత్తర్వులు జారీ చేసింది. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే ఓ ఉపాధ్యాయుడు సైతం అధికార పార్టీ ఎన్నికల ప్రచారంలో హాజరు కావడంతో ఆ అధికారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. వలంటీర్లు సైతం తమ విధి నిర్వహణలో భాగంగా అధికార పార్టీకి మద్దతుగా ప్రచారం చేస్తున్నారని, ఆరోపణలు రావడం, ఉన్నత న్యాయస్థానం స్పందించి విచారణ చేపట్టి ఆరోపణలు రుజువు కావడంతో కొంతమంది వలంటీర్లపై చర్యలు తీసుకుంది. ఈ నేపథ్యంలో వలంటీర్లు కొంతమంది అధికార పార్టీ నేతల నుంచి స్పష్టమైన హామీలు తీసుకొని స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడమే కాకుండా తమ రాజీనామాలను ప్రభుత్వ ఉన్నతాధికారులకు అందజేశారు. అంతటితో ఆగకుండా వైసిపి కండువాను కప్పుకొని పార్టీకి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ తమ నాయకుడి వద్ద స్వామి భక్తిని చాటుకుంటున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా పర్యటనకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విచ్చేశారు. చింతారెడ్డిపాళెం ప్రాంతంలో బస చేసిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసేందుకు వెళ్లిన ఎన్‌డిసిసిబి బ్యాంకు మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి దంపతులు జెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మలను సెక్యూరిటీ గార్డులు అడ్డుకోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన వెనుతిరి వెళ్లిపోయారు. పార్లమెంట్ స్థానానికి వైసిపి అభ్యర్థిగా పోటీలో ఉన్న విజయసాయిరెడ్డి ఈ సమాచారం తెలుసుకొని ఆనం విజయకుమార్‌రెడ్డి దంపతులకు పలుమార్లు ఫోన్ చేసినా వారు స్పందించలేదు. ఎన్నికల సమయం ఆసన్నం కావడంతో పోటీ చేసే అభ్యర్థులు ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా ప్రచార కార్యక్రమంలో బిజీబిజీగా గడిపేస్తున్నారు. దాదాపుగా అన్ని పార్టీలకు చెందిన కార్యకర్తలు ఇప్పటికే పలుమార్లు ఓటరు సర్వే పూర్తి చేసి తమ పార్టీకి ఓటు వేయాలంటూ ఓటర్లను ప్రసన్నం చేసుకొనే పనిలో నిమగ్నమైపోయి ఉన్నారు. ఇప్పటికే రెండు, మూడుసార్లు ఓటర్లను కలిసి ఎక్కడా లేని ప్రేమ అభిమానం, ఆప్యాతలను ప్రదర్శిస్తున్నారు. ఏది ఏమైనా ఓటరు మనస్సులో ఏమున్నది అన్నది ఏ పార్టీ కార్యకర్త పసిగట్టలేని పరిస్థితుల్లో ఉన్నారు. జిల్లాలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు కలెక్టర్ ఎం.హరినారాయణన్ అవసరమైన అన్ని ఏర్పాట్లు దాదాపుగా పూర్తి చేశామని ప్రకటించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనేందుకు అవసరమైన సిబ్బందికి ఇప్పటికే శిక్షణ కార్యక్రమం రెండు సార్లు నిర్వహించారు. పది, ఇంటర్ పరీక్షలు పూర్తి కావడంతో పది పరీక్షా పత్రాల మూల్యాంకన ప్రక్రియ దాదాపుగా జిల్లా విద్యాశాఖ పూర్తి చేసింది. ఇంటర్ మూల్యాంకన పూర్తి కావడంతో 12వ తేదీన ఫలితాలు వెల్లడించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

వీక్షణం

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నగర వ్యాప్తంగా ప్రధాన మార్గాల్లో వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక నిర్మాణాలను ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్, అధికారులను ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో శనివారం అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామలింగాపురం అండర్ బ్రిడ్జ్ నుంచి హరనాథపురం ఫ్లై ఓవర్ వరకు రోడ్డుకు ఓ వైపు పచ్చదనం ఉండేలా మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. అదేవిధంగా స్థానిక ప్రాంతంలో రోడ్డు మధ్యలో ప్రణాళికా బద్ధంగా వాహన పార్కింగ్ జరిగేలా సూచికలు ఏర్పాటు చేయాలన్నారు. ఏ.సి సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్టు వద్ద రోడ్డును అక్రమిస్తూ విక్రయాలు జరిపే ప్రదేశంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రోడ్డు



పరిశీలిస్తున్న కమిషనర్

మార్జిన్ వ్యాపారులు హద్దు దాటకుండా చర్యలు తీసుకోవాలన్నారు .నగర వ్యాప్తంగా ఆక్రమణలకు గురైన ఫుట్ పాత్‌లను క్లియర్ చేసి పాదచారులకు నడక మార్గం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. లీలా మహల్ రోడ్డుపై వాహనాల పార్కింగ్ సరైన క్రమంలో జరిగేలా ఏర్పాట్లు చేయాలని, బారకాసు ఎస్.బి.ఐ ఎదురుగా రోడ్డుపై కూడా వాహనాల పార్కింగ్, ఆక్రమణలకు గురైన ఫుట్ పాత్‌లపై చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలోని అన్ని డివైడర్లలో పచ్చదనాన్ని పెంచే మొక్కలను నాటి సంరక్షణా బాధ్యతలను చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, శానిటేషన్ సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న నారాయణ

ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్ని రాజకీయ నాటకాలు ఆడినా...ఎన్ని ఎత్తుగడలు వేసినా... మా నాయకుడు చంద్రబాబునాయుడు వద్ద సాగవని... మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లూరు నగరం 8వ డివిజన్ లో ఆయన శనివారం పర్యటించారు. అనంతరం పొంగూరు నారాయణ విలేకర్లతో మాట్లాడుతూ..ఏ డివిజన్ కెళ్లినా ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు.

ఎంపిడిఒగా సాయిలహరి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

స్థానిక ఎంపీడీఓగా పి.సాయి లహరి నియమితులయ్యారు. ఇక్కడ ఎంపీడీఓగా పనిచేసిన ప్రత్యూష రెడ్డి ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంలో తిరుపతికి బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో ఇప్పటి వరకు ఇఒపిఆర్‌డి నారాయణ రెడ్డి ఎంపీడీఓ (ఎఫ్ఏసి)గా అధికార బాధ్యతలు నిర్వర్తిం చారు. ప్రస్తుతం ఆ స్థానంలో ఇందు కూరుపేట ఎంపీడీఓ సాయి లహరి ఎఫ్ఏసిగా నియమితులయ్యారు. శనివారం సాయి లహరి అధికార బాధ్యతలు స్వీకరించారు.



భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న సోమిరెడ్డి

మృతుని కుటుంబానికి నివాళులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని వరిగొండ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కోడూరు శ్రీనివాసులు రెడ్డి (వరిగొండ చినబాబి రెడ్డి)కి మాతృ వియోగం కలిగింది. ఆయన తల్లి కోడూరు సునీతమ్మ (84) శనివారం మృతి చెందారు. గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నారు. సునీతమ్మ భౌతిక కాయాన్ని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టీడీపీ నాయకులు సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఏజిపి, ప్రముఖ న్యాయవాది కావల్ రెడ్డి సురేంద్ర నాథ్ రెడ్డి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

రాజకీయ ప్రకటనలకు డిక్లరేషన్ తప్పనిసరి

ప్రజాశక్తి-నెల్లూరు

పత్రికల్లో పొలిటికల్ అడ్వర్‌టైజ్‌మెంట్‌లు ప్రచు రించే ప్రింటర్లు... కరపత్రాలు, పోస్టర్లు ప్రచురించే ప్రింటర్లు... ప్రచురించిన 48 గంటల్లో డిక్లరేషన్ ఫారమ్‌లను జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో అందజేయాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో పెద్ద పత్రికలు, చిన్న పత్రికలు, పిరియాడికల్స్ పొలిటికల్ అడ్వర్టైజ్ మెంట్ ప్రింట్ చేస్తున్నా యని, అందుకు సంబంధించిన ఎంపెండిక్స్ - ఏ,బి, పబ్లిషర్ ఆధార్ కార్డు, ప్రకటన, పాంప్లెట్, పోస్టర్ కాపీలతో పాటు సంబంధిత బిల్లు కాపీని కూడా జత చేసి జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో గానీ, ఎం.సి.ఎం.సి. కార్యాలయంలో గానీ అందజేయాలని తెలిపారు.

ఎన్నికల ప్రక్రియలో

సెక్టోరల్ ఆఫీసర్ల పాత్ర అత్యంత కీలకం

ప్రజాశక్తి-నెల్లూరు

ఎన్నికల ప్రక్రియలో సెక్టోరల్ ఆఫీసర్ల పాత్ర అత్యంత కీలకమని, పోలింగ్ ముగిసే వరకు బాధ్యతాయుతంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ సూచించారు. శనివారం నెల్లూరు నగరపాలక సంస్థలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నెల్లూరుసిటీ, రూరల్, కోవూరు, సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని సెక్టోరల్ అధికారులకు పోలింగ్‌కు ముందు, పోలింగ్ రోజు నిర్వహించాల్సిన విధుల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నోటిఫికేషన్ జారీ అయినప్పటి నుంచి పోలింగ్ ప్రక్రియ పూర్తిస్థాయిలో ముగిసే వరకు సెక్టోరల్ అధికారులు అత్యంత అప్రమత్తంగా తమ విధులను నిర్వహించాలన్నారు. తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వివరాలు, రూట్ మ్యాప్ లను పూర్తిగా సిద్ధం చేసుకోవాలన్నారు. పోలింగ్ కు ముందు, పోలింగ్ జరిగేటప్పుడు, పోలింగ్ తరువాత ఈ మూడు ప్రక్రియలు చాలా ప్రధానమని, అలాగే ఈవీఎంల మేనేజ్మెంట్‌పై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల సంఘం అందజేసిన హ్యాండ్ బుక్‌ను క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకుంటే విధుల పట్ల అవగాహన కలుగుతుందన్నారు. పిఒలు, ఏపిఒల శిక్షణ కార్యక్రమాలను సెక్టోరల్ అధికారులు తప్పక పర్యవేక్షించాలని, శిక్షణలో ఎన్నికల సిబ్బంది అందరూ ఈవీఎంలను నలుగురు చొప్పున తమ చేతులతో స్వయంగా వారే ఆపరేట్ చేసేలా సెక్టోరల్ అధికారులు చూడాలన్నారు. ట్రైనింగ్‌లో అన్ని రకాల ఫామ్స్‌ను ఎలా పూరించాలో పూర్తిగా అవగాహన కల్పించాలన్నారు.

పోలింగ్‌కు ముందు 3 గంటలు చాలా కీలకం

మాక్‌పోల్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

మే 13 పోలింగ్ రోజున మాక్‌పోల్ ప్రక్రియ పట్ల పివోలు, ఏపివోలు అప్రమత్తంగా ఉండాలని, ఈ ప్రక్రియను సెక్టోరల్ అధికారులు పూర్తిగా పర్యవేక్షించాలన్నారు. పోలింగ్‌కు ముందురోజే ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్నచోటే సిబ్బంది బస చేయాలని, తెల్లవారు జామున 4.30 గంటలకు నిద్రలేచి 5.30 గంటలకల్లా మాక్‌పోలింగ్ నిర్వహించేందుకు సమాయత్తం కావాలన్నారు. ఈవిఎంలను ఆన్‌చేసి మాక్‌పోల్ నిర్వహించి స్లిప్ బయటకు తీసి బ్లాక్ కవర్‌లో పెట్టాలన్నారు. తరువాత క్లియర్ చేసి సున్నా చెక్ చేసి ఆఫ్ చేయాలన్నారు. పోలింగ్ నిర్వహించే ముందు ఆన్ చేసి మొత్తం ఓట్లు సున్నా వున్నాయో లేదో చెక్ చేసి సున్నా ఉంటే పోలింగ్ ప్రారంభించాలన్నారు. పోలింగ్ ముందు 3 గంటలు చాలా కీలకమని, ఈ ప్రకియను విజయవంతంగా పూర్తిచేస్తే పోలింగ్ విజయవంతమైనట్లేనని చెప్పారు. పోలింగ్ ముగిసిన తరువాత చివరి ఓటు వేసిన తరువాత క్లోజ్ బటన్ నొక్కి పిఓ డైరీలో టైమ్ నోట్ చేయాలన్నారు. సురక్షితంగా రిసెప్షన్ సెంటర్‌కు ఈవీఎంలను చేర్చే వరకు ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా సెక్టోరల్ ఆఫీసర్లు పూర్తి పర్యవేక్షణ బాధ్యత కలిగి వుండాలన్నారు. క్యూలైన్లు, తాగునీరు, పోలింగ్ కేంద్రానికి రాకపోకల మార్గాలు, పోలింగ్ కేంద్రం సమాచారం తెలిపే బ్యానరు మొదలైన మౌలిక వసతులు సమకూర్చుకోవాలన్నారు. జిల్లాలో సుమారు 1200పైగా పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటుచేస్తున్నామని, వెబ్‌కాస్టింగ్ కెమెరాలను పరిశీలించి, మొత్తం ప్రక్రియ కవర్ అయ్యేలా అనువైన ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాలని, దీనిని పరిశీలించి సెక్టోరల్ అధికారులు సర్టిఫికెటు ఇవ్వాలన్నారు. మూడు కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్న చోట ఓటరు ఫెసిలిటేట్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సహాయసహకారాలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు.

మే 8లోగా ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలి

ఓటర్లకు డోర్ టు డోర్ ఓటరు స్లిప్పులను బూత్ లెవల్ అధికారుల ద్వారా అందించే బాధ్యత సెక్టోరల్ ఆఫీసర్లదే అన్నారు. మే 8 నాటికి అన్ని ఓటరు స్లిప్పులను ప్రతి ఇంటికి అందించాలని, మిగిలిన స్లిప్పులను ఆర్వోకు అందించాలన్నారు. మార్క్‌డ్ కాపీ, ఎఎస్‌డి (అబ్సెంటీస్, షిఫ్టెడ్, డెత్) జాబితాను తయారు చేసుకోవాలని సూచించారు. అన్నిర కాల సర్టిఫికెట్లను పక్కాగా తయారు చేసుకోవాలిఅన్ని రకాల సర్టిఫికెట్లను పూర్తిగా చెక్ చేసుకుని రిసెప్షన్ సెంటర్లో అందజే యాలన్నారు. ఏ చిన్న సమస్య ఏర్పడినా ఎప్పటికప్పుడు రిటర్నింగ్ అధికారులకు తెలిపి, తగిన పరిష్కారం చూపాలన్నారు.

పోలింగ్ కు 48 గంటల ముందు ప్రిసైడిరగ్ ఆఫీసర్లు, సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద అప్పగించే ఈవీఎంలు, స్టేషనరీ నుంచి పోలింగ్ ముగిసిన తర్వాత రిసెప్షన్ సెంటర్ల వద్ద అందించే ప్రక్రియ వరకు సెక్టోరల్ ఆఫీసర్లదే పూర్తి బాధ్యత అన్నారు. ఎన్నికల సిబ్బందికి తాజాగా అన్ని భోజన, అల్పాహార సౌకర్యాలను కల్పించాలని సూచించారు. పోలింగ్ అధికారులకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మినరల్ వాటర్, బిస్కెట్ ప్యాకెట్లు, పేస్టు, బ్రష్ తో కూడిన కిట్ ను అందజేయనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఎన్నికల సిబ్బందికి విధుల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ ముగిసేలా తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో సిటీ, కోవూరు, సర్వేపల్లి, రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు వికాస్ మర్మత్, సేతు మాధవన్, చిన్నఓబులేసు, మలోల తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-వెంకటాచలం

వైసిపి ఐదేళ్ల పాలనలో సర్వేపల్లి నియోజకవర్గాన్ని రాక్షస రాజ్యమే పాలించిందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. మండలంలోని కాకుటూరు గ్రామంలో శనివారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో పలువురు వైసీపీ నాయకులతో సహా 30 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వీరందరికీ పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి సాధనంగా ఆహ్వానిం చారు. కార్యక్రమంలో గుమ్మడి రాజ యాదవ్, సర్పంచ్ డబ్బుగుంట వెంకమ్మ, డబ్బు గుంట సురేంద్ర, బండి సీనయ్య, మల్లి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు మెరుగైన సౌకర్యాలు

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

రెండుసార్లు గుండెల్లో పెట్టుకొని గెలిపించారు. మీ ఆశయాలను అనుగుణంగా పనిచేసే ఎల్లప్పుడు అందుబాటులో ఉండి మరింత సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే , టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ములుమూడి, కొమ్మరపూడి తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకచేత్తో పది రూపా యలు ఇచ్చి మరో చేత్తో 100 రూపాయలు లాక్కునే ఈ దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలన్నారు.ప్రజలకు సేవచేసే వలంటీర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించమని వారికి ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

ఇంటింటికే పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

టిడిపి అధికారంలోకి రాగానే జూన్ నుంచి 4 వేల రూపాయలు ఇంటింటికి పింఛన్ పంపిణీ జరుగుతుందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 36వ డివిజన్,



మాట్లాడుతున్న కోటంరెడ్డి

ఫత్తేఖాన్ పేటకు చెందిన గుజ్జలపూడి శ్రీధర్ నాయుడు, వెంకట నరసారెడ్డి, అరిగెల సాగర్ లు నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన సమక్షంలో శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానిం చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బాపనపల్లి శశిధర్, షణ్ముఖేశ్వరరావు, చంగలపట్టు సుబ్బయ్య, ధనుంజయ, కిరణ్ పాల్గొన్నారు.



సభకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న బస్సు

జగన్ సిద్ధం సభకు తరలిన నాయకులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

కావలి ప్రాంతంలో నిర్వహించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభకు మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, వైసీపీ నాయకులు గూడూరు విష్ణుమోహన్ రెడ్డి సారథ్యంలో శనివారం నాయకులు తరలివెళ్లారు. మండు టెండను సైతం లెక్క చేయకుండా ప్రజలు స్వచ్ఛందంగా తరలి వెళ్లడం గమనార్హం.

రాజకీయ లబ్ధి కోసమే విష ప్రచారం..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

కేవలం రాజకీయ లబ్ధి కోసమే...వైసీపీ నాయకులు పెన్షన్ల పంపిణీ విషయంలో పెన్షన్‌దారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసి ఇతరులపై విష ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ఆరోపించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లూరు నగరం 44, 46వ డివిజన్లలో శనివారం ఆయన పర్యటించారు. ముందుగా నారాయణకి స్థానిక నాయకులు, ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ఇంటింటికెళ్లి రానున్న ఎన్నికల్లో... ఎంపిగా వేమిరెడ్డిని, ఎమ్మెల్యేగా నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలని అభ్యర్థించారు